పిల్లుల్నీ పెంచుతారు. అంటే వాళ్ళప్పటికి వాటిని తింటారనా?''

''చాల్లే మరీ అన్యాయంగా మాట్లాడకండి. అవునూ, పెద్దదీన్నేదో మీరు కొని మరీ పెంచు తున్నట్టు చాలా అథారిటీగా కబుర్లు చెపుతున్నారే. ముందు యీ కోడి కలవాళ్ళు వస్తే ఏం చెప్తారో ఆలోచించుకోండి'' వస్తున్న నవ్వును దాచుకుంటూ అన్నాను.

''మాట మాటికీ ఏమిటా బెదిరింపు. నేనేమన్నా దొంగకోళ్ళు కొట్టుకొచ్చే వాడిలా కనిపిస్తున్నానా నీకు?'' మా వారు ఉక్రోషంగా అడిగారు.

''కొట్టుకు రాకపోయినా మనది కాని దాన్ని కట్టేసుకోవడమూ తప్పే. అయినా మీరూ మీ కోడీ ఎలాగన్న పొండి మహాశయా, నన్ను మాత్రం దాని సేవలకి పిలవకండి. నా కింట్లో



బోలెడు పని వుంది'' ఖచ్చితంగా చెప్పేసాను.

''ఇదేమన్నా మనిషి పిల్లా, ఆఫ్టరాల్ కోడిపిల్ల! దీన్ని పెంచేందుకు, మళ్ళీ నీ సాయం కూడా కావాలా? నా కోడిని నేనే పెంచుకుంటాను?'' కోడిని చాలా అపురూపంగా పట్టుకుని ఇంత మొహంతో దాన్ని చూసుకుంటు అన్నారు.

సడన్‌గా స్టవ్‌పై సిమ్‌లో పెట్టిన పాలగిన్నె గుర్తొచ్చింది నాకు.

''మీ కోడి బంగారం కాను. దీని గొడవలో పడి మర్చే పొయ్యాను'' నేను వంటింట్లోకి పరుగెత్తాను.

''తాడేదన్నా వుంటే యిస్తావూ?'' మా వారూ నా వెనకే కోడితో సహా వంటింట్లో కొచ్చారు.

''అయ్యోరామా, ముందా కోడి నక్కడ వదేసి రాకూడదూ! ఆఖరికి వంటింట్లో క్కూడా తీసుకురావాలా. దాని కోసమని నన్నేం అడగొద్దన్నాను అంతే. మీరే వెతుక్కోండి'' మా వార్ని నెట్టినంతా పని చేసి అవతలికి పంపేసాను.

ఇక లాభం లేదనుకుని మా వారు కోడిని ఒక చేత్తో పట్టుకుని దాన్ని కట్టేందుకై తాడు కోసం యిల్లంతా వెతుకుతూ సామాన్లన్నీ ఒకటి చేసి చివరకు పురికొస దారం తీసుకున్నారు. ఒక వైపు తాడు దాని కాలుకి కట్టి మరో కొసని పెరట్లోని జామచెట్టుకి కట్టబోయారు.

నేనంతా వంటింటి కిటికీ లోంచి చూస్తునే వున్నాను. కోడిని వదిలేసి తాడు కట్టుకుని ఆయనలా వంగారో లేదో అది ''క్కొ, క్కొ, క్కొ'' అంటూ పరుగెత్తడమూ, తాడు కాస్తా చేతిలోంచి దూసుకు పోవడమూ జరిగింది. తప్పించుకున్న కోడి గాభరగా మళ్ళీ హాల్లోకి వచ్చేసింది. మా వారు చాలా స్పీడుగా దాని వెంటే పరుగెత్తుకొచ్చారు. ఆయన్ని చూసి అది మళ్ళీ పట్టుకుంటారేమోనని భయంతో కాబోలు కంగారుగా అటు యిటూ దూకుతూ టేబిల్ పై కెగిరింది. వంటింటి గుమ్మం లోంచి నేను ''అరెరెరె'' అంటూనే వున్నాను.

మా వారు వారం క్రితమే రెండొందలు పెట్టి ముచ్చటపడి కొన్న గ్లాస్ టేబుల్ లాంప్ కిందపడి భళ్ళుమంది.

పాపం మా వారు వూహించని సంఘటనకు కళ్ళప్పగించి చేష్టలుడిగి అలా నిలుచుండి పొయ్యారు.

''ఇరవై రూపాయిలకి కక్కుర్తిపడి నన్ను తేరగా కొట్టేద్దామనుకున్నావేం నీకంతే కావాలి!'' అంటున్నట్టు ఇంతా చేసిన కోడి తన కెవ్వరూ అడ్డులేక పోవడంతో ''క్కొ క్కొ క్కొ'' అంటూ రివ్వున వీధిలో కెళ్ళిపోయింది.

●

# చిన్నారి జ్యోతి



## పూర్తి చేయండి చూద్దాం!

ఈ కనిపించే త్రిభుజంలో తెల్లని త్రిభుజాలు తొమ్మిది వున్నాయి. అందులో '0' సున్నా నుంచి '8' ఎనిమిది వరకు అంకెలను నిలిపండి. ఎటు నుంచి ఒక వరుస కూడినా పదిహేనురావాలి. అలా పూర్తి చేయండి చూద్దాం!

## ముద్దు

చదివితేనే ముద్దు
చదవకపోతే మొద్దు
బండి కడితే ఎద్దు
బడిలో చెప్పేది సుద్దు
అబద్ధమాడితే గుద్దు
ఎప్పుడు అన్యాయం వద్దు

— అయ్యల సోమయాజులు



1) ఉల్లి సుజిత
చూశారా నా గీతాంజలీ లంగా!

2) వి. వెంకట నాగ సతీష్.
చాపలే పాడు చేస్తాను. ఇక నాకు ఫోమ్ బెడ్స్ వేస్తారా?

3) బి. మానస
డాన్స్... డాన్స్...

4) వెలగపూడి అశోక్
పుష్కరాల్లో కొనుక్కున్నా!

5) ఎన్.ఎస్. నీహారిక
చూశారా నా వయ్యారం.

6) భార్గవి, తనూజ
మా కట్టు, బొట్టు నచ్చాయా?

